తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
18 ఆగస్టు 2025
పేజీలు : 10



## వల్లంపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో.. ?

- రోడ్డు లేక అవస్థలు
- పట్టించుకోని పాలకులు
- మంత్రివర్యా హామీ అమలు చేయాలని విజ్ఞప్తి




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఆ గ్రామం ఉంది. స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు గడిచాయి.ఎందరో పాలకులు ఎమ్మెల్యేలు మారారు. కానీ ఆ గ్రామ ప్రజల అవస్థలు తప్పలేదు.

ఆ గ్రామం ఊట్కూర్ మండలం వల్లంపల్లి. నారాయణపేట జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉన్నా ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రచారంలో తనను గెలిపిస్తే నారాయణ పేట నుంచి వల్లం పల్లికి బిటి రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు.

మక్తల్ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా సైతం వాకిటి శ్రీహరి పదవి బాధ్యతలు చేపట్టారు. కనీసం మంత్రిగా అయినా మా రోడ్డు వైపు చూడండి అంటూ ఆ గ్రామ ప్రజలు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కోరుతున్నారు. 2005 నుండి నలుగురు ఎమ్మెల్యేలు మారిన నేటికీ ఆ రోడ్డును వెయ్యాలనే ఆలోచన 20 ఏళ్ల నుండి ఎవరికీ రాలేదని కనీసం మంత్రిగా ఉన్నారు. *మిగతా 2లో..*

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- రూ. 64 లక్షల 128 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 17 (జనం సాక్షి)** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తున్న గంజాయి రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరిషత్ పంకజ్ హెచ్చరించారు. ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం బిడిఎల్-భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంగారెడ్డి జిల్లా ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బందితో కలిసి పాటి చౌరస్తా-రోడ్డు వద్ద ఉదయం అందాజ 11 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా ముత్తంగి వైపు సర్వీస్ రోడ్డుపై వస్తున్న తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు నెంబర్ ఎం.హెచ్ 02 సీఎల్ 4145, 2) సిల్వర్ రంగుగల మహీంద్రా బొల్లేరో కారు ఓఆర్ 02 ఏఎం 5025,

## గంజాయి పట్టివేత



### – ఉట్కూర్ ఎస్సై రమేష్

**మక్తల్, ఆగస్టు 17 (జనంసాక్షి)** ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోరేబాన్ సంజీవ్ అనే 23 సం.ల డెలివరీ బాయ్ కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కల్‌కు చెందిన వ్యక్తి పులిమామిడి గ్రామానికి చెందిన చెట్టు కింది అరవింద్ కుమార్ 22 సం.లు అనే వ్యక్తికి ఉట్కూరు శివారులోని అయ్యప్ప స్వామి టెంపుల్ వెనక భాగంలోని గల వెంచర్ లో గంజాయి అమ్ముతుండగా పక్క సమాచారంతో ఉట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఉట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాంటి వ్యసనాల బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఎవరైనా అమ్మిన, సేవించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. యువత చెడు మార్గాల బారిన పడకుండా బాగా చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ కోరారు.

## దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపట్టండి

**- జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు**

**న్యాల్ కల్, ఆగస్టు 17, (జనం సాక్షి) :** అధిక వర్షాలు, వరద ఉధృతితో చిద్రమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీం దర్, పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని దెబ్బతిన్న చాల్కి - చీకూర్తి రోడ్డును పరిశీలించారు. అత్యంత పెను ప్రమాదకంగా మారిన రోడ్లను అధికారుల బృందం పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులు వెంకటేశం, నరసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్, భూమారెడ్డి, ఉమేష్, మోహన్ రెడ్డి, కిష్టారెడ్డి, అశోక్ పటేల్, నజీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## కొండారెడ్డిపల్లి చెరువును సందర్శించిన శివకుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలోని కొండరెడ్డి పల్లి చెరువును ఆదివారం మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి సందర్శించారు. చెరువు అలిగు పారాడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచిగా వానలు కురిసి చెరువులు నిండుకుండలా మారుతున్నాయని అన్నారు. నియోజ కవర్గంలోని ప్రతి గ్రామంలోని చెరువు నిండి రైతులకు పుష్కలంగా నీరు అందాలని, భూగర్భ జలాలు పెరగాలని ఆక్షేపించారు.



# బొడ్రాయి ప్రతిష్టాపనకు మంత్రికి శ్రీపూరం గ్రామస్తుల ఆహ్వానం

**నర్వ ఆగస్టు17(జనంసాక్షి):** నర్వ మండల పరిధిలోగల శ్రీపూరం గ్రామంలో ఈనెల 21వ తేదీన జరిగే బొడ్రాయి నవగ్రహాల, జంటనాగుల ప్రతిష్టాపనకు మంత్రి డాక్టర్. వాకిటి శ్రీహరిని మక్తల్ లోని స్వ గృహం నందు కలిసి బొడ్రాయి ప్రతిష్ట పనకు రావాలని గ్రామ పెద్దలు ఆహ్వానిం చారు. తప్పకుం డా పూజ కార్యక్రమానికి వస్తానని మంత్రి చెప్పారు. ఈకార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, రంగారెడ్డి రామకృష్ణ రెడ్డి, కురుమూర్తి గౌడ్ శేఖర్ ఉమార్ ఖాన్, తిమ్మారెడ్డి రాంరెడ్డి,పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**మక్తల్, ఆగస్టు 17 (జనంసాక్షి)** పట్టణంలోని యాదవ నగర్ లో వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకుడు వెంకన్న శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ శ్రీరాములు కావలి శ్రీహరిలు మాజీ ఎమ్మెల్యే ను శాలువా పూలమాలతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న హనుమంతు, మొగులప్ప, జుట్ల శంకర్, అశోక్ కుమార్ గౌడ్, అమ్రేష్, నర్సింహా రెడ్డి, శివారెడ్డి, గుంటి రఘు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుంటే పోరాటం

### జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట బికొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రైతుల పరిహారం విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలోని లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం భూములు సేకరించి అక్కడ ఎకరాకు 23 లక్షల పరిహారం ఇచ్చి నారాయణపేటలో మాత్రం శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుంటే ప్రభుత్వం మాత్రం అరకొరగా ఎకరాకు రూ.14 లక్షల పరిహారం ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదనీ అన్నారు. న్యాయమైన పరిహారం ఇచ్చి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎత్తిపోతల పనులకు ఆటంకం జరగ కుండానే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజల అస్తిత్వం పరిరక్షణే జాగృతి లక్ష్యం

### జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** తెలంగాణ చారిత్రక, వారసత్వ అస్తిత్వ పరిరక్షణే జాగృతి లక్ష్యం అని నారాయణపేట జిల్లా జాగృతి అధ్యక్షుడు గవినోల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి 18 ఏళ్లుగా అనునిత్యం ప్రజల కోణంలో, ప్రజల కోసం పని చేస్తున్నదనీ ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి జాగృతి చేరుకుంటుందనీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిలబడుతుం దనీ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ ప్రతీక బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసిన ఘనత తెలంగాణ జాగృతి సొంతం అన్నారు. సమైక్య పాలనలో ఆదరణ కోల్పోయిన మన పండుగలు, వేడుకలను సగౌరవంగా నిలబెట్టిందన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు, సబ్బండ వర్గాలను కలుపు కొని ఊరూరా పని చేసిందనీ తెలిపారు. తెలంగాణ వాదమే లేదు అని అవతలి వాళ్లు ప్రచారం చేసిన ప్రాంతా ల్లోనూ సకల జనులను ఉద్య మం వైపు కదిలించడంలో జాగృతి క్రియాశీలంగా నిలబడిందన్నారు.

జై తెలంగాణ అని నినదించడానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి తెలంగాణ అస్తిత్వాన్నే చెరిపేసే అనేక కుట్రలకు తెరతీస్తున్న తరుణంలో జాగృతి ప్రజల వైపున నిలబడాల్సిన బాధ్యతను గుర్తించిందన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం ఆగం కావొద్దని అడుగులు వేస్తున్నదనీ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఊరూరా తెలంగాణ జాగృతి ఎంత పటిష్టంగా పని చేసిందో ఇప్పుడు కూడా అంతే బలంగా పని చేయాలని సంకల్పించిందని అబ్బారు. ఈక్రమంలోనే తెలంగాణ జాగృతి అను బంధ విభాగాలతో పాటు జిల్లా అధ్యక్షులను నియమించి జాగృతిని సంస్థాగ తంగా పటిష్ట పరచాలని అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయించారనీ తెలి పారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడిగా నాకు అవకాశం ఇచ్చి ప్రోత్స హించిన కవితకు కృతజ్ఞతలు తెలిపారు. కవిత ఆదేశాల మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించడంతో పాటు సమస్యలను ఎదు ర్కొంటున్న ప్రజల కోసం జాగృతి పక్షాన పని చేస్తా మని చెప్పారు. నారాయణ పేట్ జిల్లాలో ప్రధాన సమస్యలు అయినా యూరియా కొరత లేకుండా చూడాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణ పేట జిల్లాలో కొడంగల్- నారాయణ పేట్ లిఫ్ట్ స్కీం భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలనీ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి రైతులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చెయ్యాలనీ కోరారు.

# వల్లంపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో...?






ప్రజల అవస్థలు అర్థం చేసుకొని గ్రామానికి రోడ్డు వేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండలానికి చెందిన వల్లంపల్లి గ్రామం నుండి సత్యనారాయణ స్వామి మందిరం వరకు చినుకు పడితే చాలు చిత్తడిగామారి కనీసం రోడ్డు గూండా నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు వాపోతు న్నారు. కాగా 2005 నుండి నేటి వరకు ఆ రోడ్డును ఎవరు పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గతంలో మక్తల్ ఎమ్మెల్యేలుగా కాంగ్రెస్ నుండి స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నుండి స్వర్గీయ ఎల్కోటి ఎల్లారెడ్డి, కాంగ్రెస్ ఆ తర్వాత భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నుండి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నుండి డీకే అరుణ మంత్రిగా సైతం పదవీ కాలం కొనసాగించారు కానీ రోడ్డు వేసి, గ్రామం నుండి జిల్లా కేంద్రానికి రాకపోకలు కొనసాగించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే పాపాన పోలేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది 18 నెలల తర్వాత మంత్రిగా వాకిటి శ్రీహరి కొనసాగుతు న్నారు. కనీసం ఇప్పటి కాంగ్రెస్ మంత్రి అయిన ఆ రోడ్డు గురించి ఆలోచించి రోడ్డు వేయాలని ఇచ్చిన హామీ అమలు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం



**మక్తల్, ఆగస్టు 17 (జనంసాక్షి)** అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఈ సందర్భంగా మక్తల్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీం, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ ఘుట్టో ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భగవంతు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ఆశాజనకంగా లేదని అన్నారు. వారికి క్వింటాల్ కు కేవలం గతం మీద 69 మాత్రమే పెంచారు. కానీ జాతీయ సగటు పెట్టుబడి ఖర్చు రూపాయలు 3135 అవుతుందని అంచనా ప్రకటించిన ధర 200389 మాత్రమే అంటే ఒక రైతుకు వరి క్వింటాల్ ధర 1366 రూపాయలు నష్టపోతారు. అలాగే పత్తికి క్వింటాల్కు రూపాయలు 16,000 ప్రకటించామని తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని 7710 ప్రకటించింది అంటే పత్తి కింటాలుకు 8290 నష్టపోతాడు ఇలా అన్ని పంటల పరిస్థితి ఇదే అందుకే వ్యవసాయ రంగంలో రైతులకు లాభం మాటే లేదు. కనీస పెట్టుబడి ఖర్చులు వెళ్లలేని పరిస్థితిలోనే రైతంగం కొట్టుమిట్టాడుతున్నారు. ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 30 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న ప్రపంచీకరణ విధానాలను కార్పొరేట్ వర్గాల నొప్పుల విధానాల దుష్పలితమే తప్ప మరొకటి కాదు. ఇప్పుడు అమెరికా ట్రంపు అధ్యక్షత పదవి చేపట్టాక ప్రపంచ పెత్తనం లో భాగంగా భారత్‌తో సహా పలు దేశాలు వ్యవసాయ సరుకులకు ఎగుమతి దిగుమతి ఒప్పందాల్లో మనకు నష్టం కలిగించే విధంగా అమెరికా భారత్ పై ఒత్తిడి తెస్తుంది.

అఖిలభారత ఐక్య రైతు సంఘం స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని రైతు వ్యతిరేక 3 చట్టాలను రద్దు చేయాలని, వరి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. యూరియా కొరత లేకుండా చూడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేష్, మహ్మద్, పిడబ్ల్యూ శారద, నరేష్, నరసింహ, శివ ప్రకాష్, మల్లేష్, రాజు గోపాల్ రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో తక్షణమే బాత్రూంలను పునరుద్ధరించాలి

**- టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 17 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని జిల్లా గ్రంథాలయంలోని పాఠకులు చేపట్టిన నిరసన కార్యక్రమంనకు హాజరై మద్దతు తెలిపిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో మూడు రోజుల నుంచి బాత్రూమ్లకు తాళం వేయడం వల్ల ముఖ్యంగా మహిళ పాఠకులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా గ్రంథాలయంలో బాత్రూమ్స్ కు తాళం వేయడం, మౌలిక సదుపాయాలు కల్పించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని, గద్వాల జిల్లా కేంద్రం లో ని జిల్లా గ్రంథాలయంలో బాత్రూమ్స్ లేక పాఠకులకు తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని, పట్టించుకోని జిల్లా యంత్రాంగం, కాంగ్రెస్ ప్రభుత్వం అని,కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ ఉందని, పలుమార్లు గ్రంథాలయ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి విన్నవించిన కూడా స్పందన లేకపోవడం చాలా బాధాకరం దురదృష్టకరం అని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితుల్లో ఉండడం సిగ్గుచేటు,తక్షణమే గ్రంథాలయంలో బాత్రూంలను పునరుద్ధరించాలని, కొత్త బాత్రూంలను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రంథాలయానికి తాళం వేసి నిరాహార దీక్ష కూర్చుంటామని పాఠకులు హెచ్చరించారని అని అన్నారు. అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే మా జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం దురదృష్టకరమ న్నారు. తక్షణమే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇక మండ లాల్లో ఉన్నటువంటి గ్రంథాలయ పరిస్థితి చాలా దారుణం అక్కడ పట్టించుకునే పరిస్థితి లేదనీ,ఈ రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇవాళ నిరుద్యోగులను మోసం చేయడం దుర్మార్గము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మాధవ్, కృష్ణ, చక్రవర్తి, కిరణ్, నటరాజ్, రవి, ఈశ్వర్, లక్ష్మి, శిరీష, పద్మ, మహేష్, శీను, చక్రి, గోవిందు, రాజు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు

**వెల్దండ ఆగస్టు 17 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం వెల్దండలో కురుమ సంఘం బీరప్ప బోనాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాజీ జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటిసి విజితా రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం లక్ష్మి కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లలిత తంబాల్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, కురుమ సంఘం నాయ కులు బద్క రామకృష్ణ, వెంకటయ్య, నమ్ము మల్లయ్య, నమ్ము వెంకటయ్య, నెంట జంగయ్య, నెంట మల్లయ్య, పేట శ్రీశైలం, నెంట బీరప్ప, కుమార్, బిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, సిర్సనగండ్ల శేఖర్,గోరటి రాజు, శేఖర్,మట్ట శ్రీను గౌడ్, వెంకటయ్య, శ్రీను, సైదులు, అనిల్,ఈదులపల్లి శ్రీనివాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్దూర్ నూతన వాలీబాల్ కమిటీ ఎన్నిక




**మద్దూరు ఆగస్టు 17 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మద్దూర్ లో వాలీబాల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా కల్లపు మహేష్, ప్రధాన కార్యదర్శిగా అతిక్, కోశాధికారిగా ఎం రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అబ్జర్వర్లు అనంతసేన, సాయినాథ్, జగదీష్, బాల్రాజ్ మద్దూర్ సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వీరేష్ గౌడ్, రమేశ్, మహేందర్, రవిపాల్, ఇక్బాల్, రవి మండల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో ఆర్ఎస్ఎస్‌కు వందేళ్లు

**- సేవా భారతి ప్రాంత అధికారి శ్రీ కిషన్ శాస్త్రి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
దేశ సేవలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కు వందేళ్లు గడిచాయని ఆర్ ఎస్ ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ప్రాంత అధికారి కిషన్ శాస్త్రి అన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వంద సంవత్సరాల, శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం మరికల్ ఖండ కేంద్రంలో వంద మంది స్వయం సేవకులతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కిషన్ శాస్త్రి మాట్లాడుతు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవా భారత ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. దానిలో భాగంగానే మరికల్ ఖండ కేంద్రం లో, ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సంఘ శతాబ్ది సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు, ప్రతి గ్రామంలో నిర్వహించాలని, ప్రతి స్వయం సేవక్ సంఘ శతాబ్దిలో విస్తృతంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ కావలి రవి కుమార్, ఖండ ప్రభారి మ్యాకం ధనంజయ ఖండ సేవా ప్రముఖ్ గుంతపాటి కొండయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, బాబురావు, సచిన్, ప్రదీప్, అఖిలపక్ష నాయకులు, యువక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి రాములు పిలుపు**

**నారాయణపేట ఆగస్ట్ 17 (జనం సాక్షి):**
ఆగస్ట్ 25, 26లలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి రాములు పిలుపునిచ్చారు. కోటకొండ గ్రామంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు స్వామినాథన్ సిఫారసుల కనపడకుండా మద్దతు ధరల గ్యారెంటీ చేయాలని రైతు పక్షాన పోరాడుతుంది అన్నారు. ఈ క్రమంలో దేశంలో వస్తున్న రైతు సంక్షోభాలు, కార్పొరేట్ విధానాలు, దేశ రైతంగా స్థితిగతులను అంచనా వేసుకుని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొనుటకు మహాసభలు దోహదపడతాయన్నారు. ఈ సభలకు రాష్ట్ర అధ్యక్షులు కచ్చుల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సభలను ప్రజలు ప్రజాసంఘవాదులు రైతులు రైతు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాములు, హాజీమాలాంగ్, అబ్దుల్ రెహ్మాన్, దామోదర్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కూరులో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు

**మల్దకల్ ఆగస్టు 17(జనంసాక్షి) :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారంమండలం పరిధిలోని ఎల్కూరు గ్రామంలో శ్రీ కృష్ణ ప్రతిమను చెన్నకేశవ గుడి దగ్గర వేదికపై ఉంచి నిత్య పూజలు చేసి రెండవ రోజు ఊరేగింపు చేశారు. ప్రతిమ కొలువు ప్రాంగణం పాల్వాయి రోడ్డు నుండిచెన్నకేశవ స్వామి టెంపుల్ వరకు ఊరేగింపుగా కృష్ణ ప్రతిమతిరిగి మండపం వద్దకు ఊరేగింపు తీసుకొచ్చారు. శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంట వరకు ఊరేగింపు జరిగింది. అనంతరం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం గ్రామం పుర వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది.భగవద్గీత శ్లోక ఉచ్చారణలతో భక్తులు పరవశించి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి -ఇందూ జ్ఞాన వేదిక ఎల్కూరు ఉత్సవ కమిటి అధ్యక్షుడు మధు,ఆంజనేయులు,వినోద్, రాజు,తిమ్మప్ప,వెంకన్న, మోహన్,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు : సీపీఐ

**వనపర్తి బ్యూరో ఆగస్టు 17 జనంసాక్షి**
దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోష కోరారు. వనపర్తి ఏఐటియుసి ఆఫీసులో జిల్లా స్వీపర్ల సమావేశంలో మాట్లాడారు. దళారుల పైరవీలతో సమస్యలు పరిష్కారం కావన్నారు. ఉద్యోగాలను పర్మెంటు చేస్తామని కొందరు ఒక్కొక్క స్వీపర్ దగ్గర రూ. 5200 వసూలు చేశారన్నారు. మోసగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. యూనియన్ పోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. 12 నెలల పెండింగ్ వేతనం పొందగలిగామన్నారు. కొందరు స్వీపర్ల నెల జీతం రూ. 1623, మరికొందరికి రూ. 4000 ఉండేదని యూనియన్ పోరాటంతో ప్రభుత్వం రూ. 5200 కు పెంచిందన్నారు. ఉద్యోగాల పెర్మనెంట్, కనీస వేతనం రూ. 26 వేలు, ప్రతి నెల ఒకటో తేదీన వేతనం కోసం పోరాటం



సాగిద్దాం అన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, లక్ష్మీనారాయణ, స్వీపర్లు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి

**శివ్వంపేట ఆగస్ట్ 17 జనంసాక్షి:** మండల పరిధిలోని కొంతన్ పల్లి గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. అలాగే గంగపుత్ర సంఘం సభ్యులు నిర్వహి ంచిన జల పందిరి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి పాల్గొనగా మాజీ వార్డు సభ్యులు గుండు శంకర్ చింతల కర్ణాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీకేఆర్ మాటా ్లడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలంటే బోనాల పండుగ ఉత్సవాలని, గ్రామ దేవతలకు బోనాలు తీయడం అనాదిగా అనావాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ గుండు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ పెంటం యాదగిరి, పెంటం శ్రీరాములు, పెద్దిపల్లి వెంకటేష్, మంగినపల్లి మహేష్, మంగినపల్లి ఆనంద్, పెంటం సత్తయ్య, గుండు నాగేష్, పెద్దిపల్లి పెద్ద వెంకటేష్, ఎం. నగేష్, పి.బిక్షపతి, పి. రమేష్, పి. అరుణ్ కుమార్, పి. రమేష్, వై. వెంకటేష్, పి. శేఖర్, వై. గోపాల్, వై. మహేష్, పి. నాగేష్, పి. లక్ష్మణ్, జే. ముత్యాలు, జీ. వేణు, పి. రాములులతో పాటు గా గంగపుత్ర సభ్యులు, సీకేఆర్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తారు రోడ్డు వేయాలి



**పాపన్నపేట, ఆగస్టు 17 (జనంసాక్షి) :**
మెదక్ - బొడ్మట్ పల్లి ప్రధాన రహదారి కొత్తపల్లి, యూసుఫ్ పేట గ్రామాల సరిహద్దులో గత కొద్దీ సంవత్సరాల క్రితం వంతెన నిర్మించి అనుసంధానంగా ఇరువైపులా తారు రోడ్డు వేయక పోవడంతో ఆ దారి గుంతల మయంగా మారిందని భాజపా మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన అ ప్రాంతంలో మాట్లాడారు. వర్షకాలంలో వాహన దారులకు ప్రయాణం ప్రమాదకరంగా మారిందని,రాత్రి వేళలో గుంతలలో పడి గాయాల బారిన పడుతున్నారన్నారు. సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టి ఈ రహదారి సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు.

## వైభవంగా సప్తాహ ప్రారంభం

**పాపన్నపేట, ఆగస్టు 17 (జనంసాక్షి) :**
కుర్తివాడ హనుమాన్ ఆలయంలో ఆదివారం వైభవంగా సప్తాహ భజన కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతూ భజన చేపట్టారు. గ్రామ పురోహితులు వెంకట రమేశ్ శర్మ ఆలయంలో గణపతి పూజ,దీపారాధన ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 23 వ తేదీ శనివారం 11.30 గంటలకు ఉద్వాసన అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు తరలి రావాలని భక్త బృందం సభ్యులు రాజు, మల్లేశం, దేవయ్య, గోపాల్, ఉపేందర్, శ్రీహరి పిలుపునిచ్చారు.



# భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**- బీరయ్య యాదవ్, రవీందర్ రెడ్డి**

**వీపనగండ్ల, ఆగస్టు 17 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రజలు అకాల వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లినప్పుడు వర్షం కురిస్తే విద్యుత్ స్తంభాల దగ్గర, చెట్ల కింద ఉండరాదని సలహా ఇచ్చారు. అదేవిధంగా పాత ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకపోవడం మంచిదని సలహా ఇచ్చారు.వర్షాలతో ఇంటి పరిసర ప్రాంతాల చుట్టూ నీరు నిల్వ ఉండడంతో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇచ్చారు.





# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 55-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు దాని విలువ సుమారు రూ. 64 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని, వివరాలు సేకరించగా ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాలోని సరఫరాదారు రాజ్ కుమార్ వద్ద నుంచి గంజాయి తెచ్చి, మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా, మలేగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో వివరించినట్లు తెలిపారు. నిందితుల వివరాలు (1) ఫిరోజ్ అహ్మద్ కలీమ్ , నాసిక్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం (2) సగర్ నాయక్ , అలియాస్ సగర్, గజపతి జిల్లా, ఒడిశా. (3) మెహబూబ్ అబ్దుల్ అహద్ అలియాస్, అంసారీ, మలేగావ్, నాసిక్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. (4) మహ్మద్ ఇర్ఫాన్ మహ్మద్ అక్టమ్ అలియాస్, ఇర్ఫాన్, మలేగావ్, నాసిక్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, గుర్తించిన 55 ప్యాకెట్లలో మొత్తం 128 కిలోల ఎండుగంజాయి, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే 5-సెల్ ఫోన్లు, 2-కార్లను సీజ్ చేసి బిడిఎల్-భానూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు.




# రిటైర్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెన్నంటూ ఉంటాను

**- ఆనంద్ కుమార్ గౌడ్**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 17 (జనం సాక్షి)**
రిటైర్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వెన్నంటూ ఉంటాను, మీ నమ్మకాన్ని వమ్ము చేయను అని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు మహ బూబ్ నగర్ రీజియన్ టిజి ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సమక్షంలో ఆర్‌టిసి జిల్లా విశ్రాంత ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షుని గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మీ అందరికీ ధన్యవాదాలు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడారు. బినాపై నమ్మకంతో నాకు గౌరవ అధ్యక్షులుగా పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. లేఖ రూపకంగా సమస్యల పరిష్కారానికై అందించిన విషయాలు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డు సౌకర్యం కల్పించడం, వృద్ధాప్య పెన్షన్లను సరియైన సమయంలో అందించడం, సంఘ భవనాలకు తోడ్పాటు అందించడం, పైన తెలియజేసిన విషయాల పరిష్కారానికై రిటైర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముఖయ మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి, మీ సమస్యల పరిష్కారం చేస్తానని అందరికీ సభాముఖంగా తెలియజేస్తున్నాను అన్నారు. మీ అందరి, దైవ ఆశీర్వాదం సహకారం వల్ల నాకు ఒకే ఒక సంవత్సరం 11 నెలలు నేను మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్గా అవకాశము కలిగించిన్నం దుకు, పట్టణ అభివృద్ధిలో గౌరవ ఎమ్మెల్యే యెన్న మన్న సహకారంతో పనులు పూర్తి చేసుకోగలి గాము అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ రహి మాన్ సోఫి, రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య, రాష్ట్ర పెద్దలు బుచ్చా రెడ్డి, బసన్న, కొండయ్య, జిల్లా అధ్యక్షులు భాస్కర చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మయపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఎస్ఎస్ రెడ్డి, వెంకటయ్య, పాషా, రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.





దూషణలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

# దోషులపై కేసులు నమోదు చేయాలి

## బీఆర్ఎస్ నేతల డిమాండ్

**వనపర్తి, ఆగష్టు 17 (జనంసాక్షి):** వనపర్తిఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొంతమందిని క్యాంపు ఆఫీసులో పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకొని సోషల్ మీడియాలో తమ పార్టీ నాయకులపై వ్యక్తిగత దూషణలు చేయిస్తున్నారని పలువురు బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రత్యేకంగా అంబటి రమేశ్ అనే వ్యక్తి లం.... కొడుకులారా అంటూ సంబోధిస్తూ వాయిస్ కాల్స్ ద్వారా బెదిరిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు స్థానిక రాజీవ్ చౌరస్తాలో పలువురు రాజానగరం గ్రామస్థులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం మెరుపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్



జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రాజనగరం సింగిల్ విండో చైర్మెన్, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు పనిగట్టుకొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటు తమ పార్టీ జిల్లా నాయకులను దురుసు మాటలు మాట్లాడుతున్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, అందుకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలపై తాము రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉల్టా బాధితులపై కేసులు నమోదు చేశారని అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు ప్రజలకు సమాన న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా దోషులను శిక్షించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా డిఎన్ఆర్

**ఆగస్టు ఆగస్టు 17 (జనం సాక్షి) :** ఉర్కొండ మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో గోవిందు రాములమ్మ, బొమ్మరాజు పల్లి గ్రామంలో ఇస్తారమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి తక్షణ ఆర్థిక సహాయం 5000 వేల రూపాయల చొప్పున 10 వేలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగారెడ్డి, నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్, పవన్ గోవింద్ సుధాకర్ డిఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ




**చారకొండ ఆగస్టు 17 (జనంసాక్షి) :** మండలం లోని గోకారం గ్రామంలో నేడు తెలంగాణ తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ పశువులను కాస్తూ, చుట్టుపక్కల గ్రామస్తులతో సామరస్యాన్ని పాటిస్తూ అభినవ దళిత, బహుజన ఉద్యమానికి నాయకుడుగా ఎదిగాడు అని అన్నారు. పాపన్న గొప్పతనం, పోరాటం అగ్రకుల ఆధిపత్యం, జమీందార్ల అరాచకపు పాలనకు వ్యతిరేకంగా తన సిద్ధాంతాలు, ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడు అని /అన్నారు. స్వీయ సైన్యంతో దాదాపు 20 కోట్లను జయించి, గోల్కొండ కోటను స్వాధీన పరచుకొని ఏడు నెలలు పరిపాలించాడు అని వారన్నారు. మొగలయ్య అధికారులను తెలంగాణలో తొలిసారి ఎదుర్కొన్న బహుజన నాయకుడు పాపన్న గౌడ్ అని అన్నారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కుల పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొనాలని కోరారు.

# మండలంలో కూలీల డిమాండ్

- స్థానిక కూలీలు సమయం తక్కువ కూలి ఎక్కువ

**మహమ్మదాబాద్ /గండీడ్, ఆగస్టు 17 (జనం సాక్షి):** మండలంలోని వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయంలో ఎన్నో ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చినా,వరినాట్ల పనిని మాత్రం ఇప్పటికీ కూలీలతోనే సాగిస్తున్నారు. గ్రామంలో వరి నాటు యంత్రాలు లభ్యం కాకపోవడంతో రైతులు కూలీలపై ఆధారపడుతున్నారు. అయితే రైతులు అందరూ ఒకేసారి నాట్లు వేయడం ప్రారంభించడంతో కూలీల కొరత ఏర్పడింది. ఈనేపథ్యంలో కూలీలకు భారీ డిమాండ్ నెలకొంది. స్థానిక కూలీలు ఒక్క ఎకరాకు 7,000 రూపాయలు ఇవ్వాలని చెబుతుండగా ఉపాధి



కోసం బీహార్ రాష్ట్రం నుండి వచ్చిన కూలీలు ఎకరాకు 4,500 రూపాయలకు పని చేయడానికి ముందుకు వచ్చారు.

- గాధిర్యాల్ గ్రామంలో వరి నాటుతున్న బీహార్ రాష్ట్రం కూలీలు



ఆదివారం గాధిర్యాల్ గ్రామంలో బీహార్ రాష్ట్రానికి చెందిన మగవారు వరినారు నాటుతున్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 6 ఎకరాల వరినాట్లు నాటారు.దీంతో రైతు లు కొంత ఊరట చెందుతున్నారు. ఇలాంటి సమయంలో బీహార్ కూలీలు రాకపోతే మాకు చాలా ఇబ్బం దులు వచ్చేవి. వారు రావడంతో వరి నాట్ల పనులు సాఫీగా జరుగుతున్నాయని బిఆర్ఎస్ మాజీ సర్పంచి పి వెంకటరామిరెడ్డి తెలిపారు.



# మర్రిపల్లిలో ఘనంగా బోనాల పండగ

**చారకొండ, ఆగస్టు 17 (జనంసాక్షి)**
మండలంలోని మర్రిపల్లిలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఘనంగా గ్రామదేవతలకు ఒకపొద్దులతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ యువకులు డబ్బు సప్పులతో నృత్యాలు చేస్తూ ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండుగలో పాల్గొని గ్రామదేవతల ఆశీర్వాదం కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండల్, మాజీ సర్పంచ్ నరేష్ నాయక్, విజయ్, సంజీవ, కొండల్, పాండు, లాలు, రాజు గ్రామ ప్రజలు, మహిళలు యువకులు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎంజె ఆర్ ఆర్థిక సహాయం



**ఉర్కొండ, ఆగస్టు 17 (జనం సాక్షి) :** మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో క్యాత్రమోని పాపయ్య, గోవిందు రాములమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిజెపి సీనియర్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5000 చొప్పున 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుజీవన్ రెడ్డి, ఓర్సు ఆంజనేయులు, సంగోజు బ్రహ్మచారి, జమ్ముల గణేష్, సంగోజు వెంకటేష్, జమ్ముల జంగయ్య, గుండ్లపల్లి లక్ష్మణ్, హరిప్రసాద్, రాము, శ్రీనివాస్ యాదవ్, అనిల్ కుమార్, కురువ రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**చారకొండ ఆగస్టు 17 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో కె ఆర్ కె ఫంక్షన్ హాల్లో రేపు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ యువ నాయకులు చింతపల్లి చండీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్,సత్యం వస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

